కొత్త అల్లుడు కొత్త పండుగ

"అయితే పండుక్కి అల్లుణ్ణి పిలవాలన్న మాట!" అన్నాడు జానకిరామయ్య పేపరు చదువుతూ. 'అందుకే కన్యగ్రామాని ఊరికే అనలేదు పెద్దలు!' అనుకున్నాడు మనసులో.

"పిలవాలా అని మెల్లిగా అంటారేమిటి? మామామాసంలో పెళ్లయిందా ... ఇదే మొదటి పండుగ కదా ... పైగా కొత్త సంవత్సరం ... మొట్టమొదటి పండుక్కి మొగం చూపుకుంటే — అల్లుడేమనుకుంటాడూ?" అంది, గుమ్మంలో తీరుబడిగా కూర్చున్న కామాక్షమ్మ. 'అయినా ఈ ముఖానికి ఓ ముద్దూ, ముచ్చటా తెలిసేడిస్తేగా!' అనుకుంది మనసులో.

"మొన్ననే కదా, రెండు నెలలయేసరికి పెళ్లయి ... నెల్లాళ్లయి కొత్తకాపరం పెట్టాడు కదా పెళ్లాన్ని తీసుకువెళ్లి ... అంతదూరంనుంచి మళ్లీ వస్తాడా... అని!" అన్నాడు జానకిరామయ్య సాలోచనగా. 'ఎందుకు రాడూ? ఊరికే అత్తారింటిలో కూర్చొని మేయడానికి ...! వాళ్లకేం తెలుస్తుంది తన బాధ! పెళ్లికి కూతురి పేర పెట్టిన బాంకులో ఉన్న పది వేలూ సరిపోక... మళ్లీ మూడు వేలు అప్పు చెయ్యవలసి వచ్చింది. అంత డబ్బు పోసి పెళ్లి చేసినా ... ఏదో తక్కువయిందని పెళ్లిలో ఒకటే నస పెళ్లివారు... ఇప్పుడు ఈ పండుగలూ అవీ అంటే ...?' అనుకున్నాడు జానకిరామయ్య.

ఐటెక్స్

సౌందర్య సాధనములు

ఐటెక్స్ కాటుక
ఐటెక్స్ బింది
ఐటెక్స్ బింది స్పెషల్
ఐటెక్స్ కుంకుమ పేస్ట్
ఐటెక్స్ కుంకుమ పేస్ట్ 5 IN 1

ARAVIND LABORATORIES
P. B. 1415., MADRAS-17

"బాగుందండీ ... ఆడమ వచ్చినా రాకపోయినా పిలవడం మన ధర్మం కదా. అయినా ఎందుకు రాడండీ ... మొదటి పండుక్కి ఎవరు రాకుండా ఉంటారూ?" అంది కామాక్షమ్మ.

"మరి .. [illegible] ఏమన్నా ఇవ్వాలా?"

"ఇవ్వద్దా మరి ... మొదటి పండుగకి పిలిచి ... ఉత్త [illegible] అయిపోవడమా? ఓ [illegible] పెట్టి ఓ ట్రాన్సిస్టరు కొని ఇస్తే [illegible] పోతుంది. బట్టలు ఎలాగూ [illegible] ఇద్దరికీ!" కామాక్షమ్మ తన్నే వాళ్ళేసుంటే 'డబ్బుని గురించి తంయన [illegible] గానీ ... మర్యాద లేదా [illegible] ఆఫీసరు హోదా ఎవడివ్వాడో [illegible] తంయన గారికి!' అనుకుంటి కామాక్షమ్మ భర్త ధోరణి గమనించి.

"అయితే ఎంత లేదన్నా [illegible] వందలు ఖర్చన్న మాటే" అన్నాడు మెల్లిగా జానకిరామయ్యతో 'దానికేం తెలుస్తుంది కష్టం, నష్టం! అది పెడదాం, ఇది పెడదామని కబుర్లు చెబుతుంది... మహా తనకే కూతురి మీద ప్రేమ ఉన్నట్టు! ఇప్పటికి తమ ఆవిడ అప్పుల్లో ఉన్నాడు!'

"గోపీ ఇంకా రాలేదా? ..." అన్నాడు పైకి, ఆ విషయాన్ని తప్పించి. జానకిరామయ్య [illegible] రేడియో ఆన్ చేశాడు. మన్నగా [illegible] సంగీతం [illegible] [illegible] తొమ్మిది [illegible] [illegible]

"[illegible] ... ఇంకా వచ్చి [illegible] కామాక్షమ్మ [illegible] అంటూ అంది.

"పిడికి పిసినూలు పిన్నీ... పరీక్షలు దగ్గరికి వస్తున్నాయి పడుకోకూడదూ!" అన్నాడు మెడ్కుంటూ జానకిరామయ్య.

"ఏవరో ఫ్రెండు వచ్చి బలవంతం పెడితే వెళ్ళాడు! ఈ తుర్య వెళ్ళటం లేదుగా!" అంటూ కొడుకుని మోకు మేకొని వచ్చిం దామె.

"అమ్మాయి పడుకుందా...?"

"ఇంకా లేదండీ ... పక్క గదిలో పడుపుకుంటూంది!" అంది, రెండవ కూతురు ఉష గురించి.

"నిద్ర వస్తూంది ... పక్కవేయ్!" అన్నాడు జానకిరామయ్య. కామాక్షమ్మ లేచింది. పడక గదిలోకి వెళ్ళి పక్కను పరిచేసి వచ్చింది.

"అబ్బాయికి ఉత్తరం రాయండి... ఇంక పదిరోజులేగా ఉంది పండుగ!" అంది మళ్ళీ.

అల్లుడికి అత్తాళ అంటారు. అందులోనూ కొత్త అల్లుళ్ళ ఆశ మరీ అధికంగా ఉంటుంది. తనకూలవతి అయిన భార్య లభించిందనే తృప్తిని కూడా మింగేసేటంత ఆశ ఉంటుంది. కనకనే పెళ్ళి అయిన కొత్తల్లో అల్లుళ్ళను ఆహ్వానించడానికి భయపడతారు అత్తవారు. ఆ భయాన్ని సరిగానే అర్థం చేసుకొంటారు అల్లుళ్ళు. ఎలా తెగుతుంది ఈ సమస్య?

"రాస్తాను రేపే! వది రోజులు సెలవు పెట్టి ... అమ్మాయిని తీసుకుని పండుగకు రా అని రాస్తే సరిపోతుందిగా!" అన్నాడు జానకిరామయ్య, రేడియో కట్టేసి, లేచి నిలబడుతూ.

"చాలు ... అలాగే రాయండి సరిపోతుంది... ముందరే రాస్తే వయంకదా అని ... అతనికి సెలవూ అదీ శాంక్షన చెయ్యాలి కదా!"

వది గంటలు కొట్టింది గడియారం!

"అప్పుడే వది అయింది...వడుకోండి.. అల్లుడికి ఉత్తరం రేపు రాయొచ్చులెండి" అంది కామాక్షమ్మ.

'ఇంక వడుకోవడమేమిటి! అల్లుడు వచ్చి వెళ్ళేవరకూ తను మౌనంగా నిద్ర పోగలడా!' అనుకున్నాడు జానకిరామయ్య, వడక గదిలోకి వెళుతూ.

• * •

"నాన్నగారు లెటరు వ్రాశారండి!" అంది సంతోషంగా లత, అప్పుడే ఆఫీసు నుంచి వచ్చిన భర్త మూర్తితో.

"ఏం రాశా రేమిటి?" అన్నాడు మూర్తి టై విప్పుకుంటూ.

"సంవత్సరాది పండుగ కదా ఇంక వది రోజుల్లో ... మొదట పండుగకదా. .. సెలవు పెట్టి ఇద్దరినీ రమ్మని రాశారు!" అంది లెటర్ డ్రాయరులోంచి తీసి ఇస్తూ.

"అదేనా! ఇంకే మయినా రాశారా?" అన్నాడు లుంగీ కట్టుకుంటూ. 'లెటరు రాసేస్తే వదిలిపోతుం దనుకున్నట్టున్నాడు మామగారు ... అసలు మొదటి పండుగకు ... తను వచ్చి పిలవాలి ... అయినా ఆయన మర్యాద తనకి పెళ్ళిలోనే తెలిసిపోయింది!' అనుకున్నాడు లోపల.

"ఇంకేం రాయలేదండి! ... ఆయనే స్వయంగా వచ్చి పిలుద్దా మనుకున్నారు గానీ ... ఆఫీసులో సెలవు ఇవ్వలేదుట! దాని గురించి ఏమనుకోక ... తప్పక రావాలి! అని రాశారు" అంది లత... లెటర్ విప్పి చూస్తూ.

'ఆయనే స్వయంగా వచ్చి పిలుద్దా మనుకున్నాడట... ఎందుకులే డబ్బు ఖర్చు అని ఊరుకున్నట్టున్నాడు... పైగా ఆఫీసు...సెలవు ఇయ్యలేదని వంక!' అనుకున్నాడు మూర్తి మనసులో.

"అక్కడ పెట్టు లెటర్... తరవాత చూస్తాలే" అని బాత్‌రూమ్‌లోకి వెళ్ళి కాళ్ళు, ముఖం కడుక్కుని వచ్చాడు. కుర్చీలో కూర్చుని పేపరు తిరగేస్తున్నాడు.

ఇంతలో లత లోనికి వెళ్ళి కాఫీ కలిపి తీసుకొని వచ్చింది. డ్రాయరుమీద పెట్టి "తీసుకోండి" అంది.

మూర్తి కాఫీ కప్పు తీసుకుని తాగడం మొదలు పెట్టాడు. "ఇదిగో లెటరు, చూశారా?" అంటూ అందించింది లత.

మూర్తి ముఖం తీవ్రంగా పెట్టుకుని లెటర్ అందుకున్నాడు. దాన్ని పూర్తిగా చదివి మౌనంగా డ్రాయరు మీదికి గిరాటు వేశాడు.

అన్యమానం ఏదో సరదాగా మాట్లాడే మూర్తి ఎందు కలాగ మౌనంగా మారిపోయాడో అర్థంకాలేదు లతకు.

"ఏమంటారూ?" అంది లత మళ్ళీ పక్క కుర్చీలో కూర్చుంటూ.

"ఏముంది అనడానికి?" అన్నాడు మూర్తి మెల్లిగా.

"అయితే రేపు సెలవు పెట్టండి... ఓ వది రోజులు" అంది లత ఆశగా.

"సెలవా? ... మొన్ననే పెళ్ళికి సెలవంతా అయిపోయింది కదూ... మళ్ళీ ఇమ్మంటే ఎలాగా?" అన్నాడు మూర్తి ఆలోచిస్తూ.

"బాగుందండి ... వాళ్ళు సెలవు తీసుకోండి అని ఇస్తారేమిటి? మనమే ఎలాగో చూచుకోవాలి!" అంది లత... తలిదండ్రులను వదిలి ఇంతవరకూ ఉండకపోవడంతో, తను వాళ్ళని వదిలి నెల్లాళ్ళయి వచ్చినా ఆమెకు ఎన్నో సంవత్సరాలు చూడనట్టుగా ఉంది. అందుకే ఆమెకు వెళ్ళాలని చాలా పట్టుగా ఉంది.

"చూద్దాం... మరి ... ఆఫీసులో సెలవు శాంక్షను చేస్తారో లేదో?" అన్నాడు. 'అయినా ... ఈ ఆడవాళ్ళు ఎప్పుడు పుట్టింటి వాళ్ళు పిలుస్తారా అని కాచిపెట్టుకుని కూర్చుంటారు సిద్ధంగా!' అని విసుక్కున్నాడు మనసులో.

"ధాన్సు పోగొట్టుకోవటం మంచిది కాదు — తెలుసా? కొత్త అల్లుడుగారు కదా ... పండుక్కి వెళితే ఏదైనా ప్రెజంటేషన్ కొట్టెయ్య వచ్చు! ఏమంటారూ?" అంది సరదాగా, అతనిని ఉషారు చేస్తూ లత.

'మీ నాన్న కంత సరదా ఏడిస్తే... బాగానే ఉంటుంది!' అనుకున్నాడు మూర్తి మనసులో.

"అయితే నా కన్న ముందర నీవే ఆశపడుతున్నా వన్న మాట, మీ నాన్న ఇచ్చేదానికోసం!" అన్నాడు పైకి, కాఫీ తాగటం పూర్తిచేసి కప్పు డ్రాయరు మీద పెడుతూ.

"వాకాండి! నా కలాంటి ఆశలేం లేవు... అయినా ఎంతని పెడతారు వాళ్ళు? స్టేజిమీద ఎక్కి వరకట్నం గురించి గంటల తరబడి యువకులు లెక్చర్లు దంచడమే గానీ ... పెళ్ళికి మటుకు కానీ తక్కువయితే పీటల మీద కూర్చోరు" అంది లత, మూర్తి కట్నం తీసుకున్నాడని మంటగా.

"మరి ఇలాంటి కబుర్లు చెప్పేవారు ... ఇంత కట్నం ఇస్తాం, అంత కట్నం ఇస్తామని ... పెళ్ళికొడుకు కోసం ఎగబాకడ మెందుకో? నే నెక్కువ ఇస్తాను, నే విస్తానని వెంటబడుతూ ప్రాణం తీస్తుంటే ... కట్నం తీసుకోక ఏం చెయ్యం?" అన్నాడు మూర్తి ఎగతాళిగా.

"వరేలెండి ... దానిని గురించి, అయిపోయిన వాటిని గురించి మన మెందుకు పోట్లాడుకోవడం? ఇప్పుడు మనం ... వెళ్ళినా ... నాన్నగారికి ఖర్చే! మొన్ననే పెళ్ళికి ఎంతో డబ్బు ఖర్చయింది" అంది తండ్రి మీద సానుభూతిగా లత.

'సరిపోయింది ... ఆ తండ్రికి తగ్గ కూతురే!' అనుకున్నాడు మూర్తి.

"అంత ఖర్చు అవుతుందనుకున్న వాళ్ళు ... కూతుళ్ళకి పెళ్ళిళ్ళే చేయకూడదు ... మీ నాన్నగారి కన్న ముందు నీకే బాధగా ఉన్నట్టుంది... రమ్మని పిలవగానే, వెళ్ళిపోవడానికి ... నా కింకేం పనేం లేదేమిటి?" అన్నాడు తీవ్రంగా మూర్తి.

అతని మాటల ధోరణిలో తేడా కనిపించింది లతకు. ఇన్ని రోజుల బట్టి ఎంతో సరదాగా కబుర్లు చెప్పే మనిషి... అత్తవారి విషయాల వరకూ వచ్చేసరికి కాస్త విసుక్కుంటున్నట్టుగా కనిపించింది ఆమెకు. 'ఎంతయినా కొత్త అల్లుడు కదా ... ఎక్కడికి పోతా యా లక్షణాలు!' అనుకుంది.

"అదేమిటండీ, అలా అంటారూ? మధ్య నా కెందుకు బాధ? ఇచ్చేది ఆయన ... పుచ్చుకునేది మీరు ... నాకేం తెలుసు? అయినా వాళ్ళు ఎంతో సరదాగా లెటర్ వ్రాస్తే ... మీరు అలా అనడం ఏం బాగా లేదు!" అంది పైకి, మూర్తికి నచ్చచెప్పే విధానంగా. 'అయినా లోపల ఏదో మనసులో పెట్టుకుంటారు... పైకి చెప్పరు! ఏం తెలుస్తాయి ఇతరులకి ... ఇటువంటి నన మనుష్యులంటే విసుగు నాకు!' అని లోపల విసుక్కుంది మూర్తిని, లత.

"మధ్య నా మాటలు బాగా లేక పోవడ మేమిటి? మీ నాన్న గారు పండుక్కి రమ్మని నీకు వ్రాశారు ... వద్దనడానికి నే నెవరిని?" అన్నాడు మూర్తి.

బొమ్మ—పి. సరస్వతి (ప్రథమ-10)

"ఇది మరీ బాగుంది ... నన్ను పిలవడం ఏమిటి . . . అసలు మీరు ముఖ్యం. మొదటి పండుగ, కొత్త అల్లుడు అని ... మీరు రాకుండా నే వెలాగ వెళతానూ? లీవు విషయం రేపు కనుక్కోండి!" అంది లత, మెల్లగా అతని మనసు తిప్పుతూ.

"లీవు ఏమంటారో ... కష్టం గ్రాంటవడం ... నా మాట ఎలాగ ఉన్నా నీవు వెళుదువు గానిలే తప్పకుండా!" అన్నాడు మూర్తి. 'రమ లీవు అడిగితే కాదనే వారు ఎవరూ లేరు ఆఫీసులో ... తన కంత ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది... ఆ విషయం పైకి చెప్పేస్తే లోకువయిపోతాడు తను ... రమ ఎంతయినా కొత్త అల్లుడు కదా ... దిట్టు చూపించాలి!' అనుకున్నాడు.

"నేనా? మీరు రాకుండానా ...? అలా వెళ్లను ... మీరు వస్తే, ఇద్దరం సరదాగా కలిసి వెళ్లడం... లేకపోతే ... నేనూ వెళ్లను!" అంది లత బిచ్చిగా. 'నిజంగా ఆయన రాకపోతే ... తనని వెళ్లనివ్వరేమో ఖర్మ! అలా అన్నాడు కదా అంటారేమో!' అనుకుంది లత మనసులో.

"సరేలే ... నా గురించి నీవు మాను కోవడ మెందుకు? ... మీ వాళ్లందరూ నన్ను అడిపోసుకుంటారు! నీ కోసమైనా నేను రాక తప్పదు కదా!" అన్నాడు మూర్తి.

'అయినా ... ఈరికే మానుకోవడ మెందుకు ... మామగారు రమకి ఏం పెడతాడో ... అనవసరంగా పోట్టుకోవడ మెందుకూ? ఆఫీసరు కదా! కాస్త విలవయింది పెట్టకుండా ఉంటాడా?' అనుకున్నాడు మూర్తి లోపల.

* * *

"అమ్మా ... అక్కా, బావా వచ్చారేవ్!" అంటూ సంతోషంగా ఎదురు వెళ్లింది ఉష, రిక్షా దిగుతున్న భార్యా భర్తలకు.

అప్పటికి రాత్రి ఏడయింది. జానకి రామయ్య అప్పుడే ఆఫీసునుంచి వచ్చి తెలుగులో వస్తున్న వార్తలు వింటున్నాడు. కూతురు ఉష మాటలు విని లేచి బయటికి వెళ్లాడు. అప్పుడే కామాక్షమ్మ వంట గదిలోంచి సంతోషంగా బయటికి వచ్చింది.

"ఏమోయ్! బాగున్నావా? ఇదేవా రావడం?" అన్నాడు జానకిరామయ్య అల్లుడిని పలకరిస్తూ. 'ఇంకా పండుగ వారం రోజులుంది కదా! ఇప్పుడే రావడట మెందుకో ... తను మాటవరసకి రమ్మని రాసేస్తే వచ్చెయ్యాలి? ... ఇవలు ఎప్పుడు మామగారు తెలుగు వ్రాస్తారా, వెళదామా అని కాచిపెట్టుకుని కూర్చున్నట్టున్నాడు ... పండుగ రేపనగా వస్తే సరిపోదూ?' అనుకున్నాడు మనసులో.

"నిన్ననగా అక్కడ బయలు దేరితే ... ఇప్పటికి వచ్చాం ... చాలా రష్‌గా ఉంది ట్రెయిను. విసుగొచ్చేసిందండి ... అప్పటికి ఆఫీసులో సెలవు ఇవ్వనని ఒకటే గొడవ... పది రోజులు ముందు రమ్మని రాశారు మీరు ... ఎలా కుదురుతుందండీ ... అక్కడికి వారం రోజులు శాంక్షను చేసేసరికి గగనమయింది!" అన్నాడు మూర్తి, రిక్షావాడికి డబ్బులు ఇస్తూ.

"అదేమిటే, అమ్మాయ్, అలా చిక్కిపోయావు?" అంది కామాక్షమ్మ, కూతురుని ఆప్యాయంగా చూస్తూ.

'చిక్కడ మేం తెగులు, చక్కగా ఉంటేనూ ... అక్కడికి వాళ్లమ్మాయికి తను అన్నం పెట్టలేనట్టే మాట్లాడుతూంది ... అత్తగారు!' అనుకున్నాడు మూర్తి.

"ఏదమ్మా! అక్కడ ఒక్కదాన్ని వండుకుని తినడం కదా! ఏం సయిస్తుంది? ఇక్కడంటే నీవు ప్రేమగా పెట్టేదానివి!" అంది లత, తల్లి ప్రేమకు పొంగిపోతూ. 'ఎలాగైనా కన్నతల్లి మమకారం ఎవరి కుంటుంది!' అనుకుంది మనసులో.

"బావగారా ... ఎప్పుడు రాక?" అంటూ అప్పుడే వచ్చిన గోపీ సైకిలు వరండాలో పెడుతూ అడిగాడు.

"ఇప్పుడేనోయ్! బాగా చదువుతున్నావా ... ఆఖరి సంవత్సరంకూడా లాగుంది" అన్నాడు మూర్తి, ఇంజనీరింగు చదువుతున్న బావమరిదిని.

"కబుర్లు తరవాత చెప్పుకుందురు గాని ... కాస్త స్నానం చెయ్యవోయ్! ... పేడిపీళ్లు పెడతా వేమిటి?" అంటూ భార్యకేసి తిరిగి అన్నాడు జానకిరామయ్య.

"అబ్బే! పేడిపీళ్లు ఏందుకండీ ... వేసం కాలం వచ్చేస్తేనూ! హాయిగా చల్లటి నీళ్లు పోసుకుంటాను!" అన్నాడు మూర్తి.

"అయితే ... వదండి" అంటూ లత లోనికి దారితీసింది.

చేతిలో ఉన్న సూటుకేసు పక్కనున్న గదిలో పెట్టింది. కామాక్షమ్మ—"ఉషా! ఇలా రా!" అంటూ వంటగదిలోకి వెళ్లింది.

"చూడూ! అక్కడ బాత్ రూమ్‌లో నీళ్లు ఉన్నాయో లేదో?" అంటూ ఆమెకి పురమాయించింది.

"సరేలే ... అది నేను చూసుకుంటాను గానీ ... నీవు మళ్లీ అన్నం వండాలేమో చూడు... ఇంతలో నేను కాఫీ కలిపి ఇస్తాను బావగారికి!" అంటూ ఉష పెరట్లోకి నడిచింది.

"ఏమిటమ్మా! నీ ఒంట్లో కులాసాగా ఉందా?" అంటూ లత వచ్చింది. ఆమె వెనకాల మూర్తి కూడా వచ్చాడు. "ఇలా రండి, బావగారూ ... ఇక్కడ పెట్టాం స్నానం చెయ్యడానికి నీళ్లు!" అంటూ ఉష వచ్చి మూర్తిని బాత్‌రూమ్ దగ్గిరికి తీసుకువెళ్లింది.

లత వంటగదిలో పీట వాల్చుకుని కూర్చుంది.

"ఏం కులాసాలే ... అదే ... మీ నాన్నగారు ఈ మధ్య మరీ నీరసంగా ఉంటున్నారు ... పెళ్లిలో అలా ఇలా తిరిగారేమో ... ఆ బడలిక ఇంకా పోలేదు" అంది కామాక్షమ్మ, స్టౌమీద మళ్లీ ఎసరు పడేసి. ఇంకొక స్టౌవ్‌మీద కాఫీ డికాషన్ పడేసింది.

"బావగారికి స్ట్రాంగ్ కాఫీ ... మంచి ఘాటుగా ఉండాలేవ్, అమ్మా!" అంటూ ఉష వచ్చింది.

"ఏమే, అక్కా, ఎలా ఉంది కలకత్తా? అన్నీ చూశావా?" అంది లతతో.

"ఇంకా ఏదీ ... మొన్ననే కదా వెళతా ... బాగా చదువుతున్నావా?

ఫస్టు ఇయరు పబ్లిక్ లేదుగా మీకు" అంది లత, బి. ఎ. మొదటి సంవత్సరం చదువుతున్న చెల్లెలిని.

"వెధవ పరీక్షల గొడవ! ... ఫస్టు ఇయరులో లేదులే ... ఏమండీ, బావగారు ... మీ కలకత్తా మాకు చూపించరా ఏమిటీ?" అంటూ సరదాగా అడిగింది ఉష. అప్పుడే స్నానంచేసి వస్తున్న మూర్తిని.

"తప్పకుండాను ... మీ రందరూ రావాలేగానీ!" అన్నాడు మూర్తి గదిలోకి వెళుతూ. 'ఇప్పటికి తనకు బియ్యం దొరకడం లేదు... ఇంక వీళ్లు చూడ్డానికి వచ్చామని తన ఇంట్లో ఉన్నారంటే ... తన పని అయినట్టే ... అదేమీ ఈస్టు గోదావరి జిల్లా కాదు!' అనుకున్నాడు మనసులో.

గదిలోకి వెళ్లి లుంగీ కట్టుకుని వచ్చి ... హాలులోకి వచ్చి ... మామగారి ఎదురుగుండా సోఫాలో కూర్చున్నాడు మూర్తి.

"బావగారికి లైట్ కాఫీ!" అంటూ ఉష వచ్చి కాఫీ ఇచ్చింది మూర్తికి.

"ఇప్పుడేమిటి కాఫీ ... భోజనం వేళ అయిందిగా!" అన్నాడు మూర్తి, కాఫీ కప్పు అందుకుంటూనే.

"అందుకనే కదండీ ... లైట్‌గా అన్నాము!" అంది ఉష. "భయపడకండి. కాఫీతో ఈ రాత్రికి సరిపుచ్చుతా మనుకుంటున్నారా ... భోజనం పెడతాం లెండి" అంది నవ్వుతూ.

"నాకేం ఆ భయం లేదు ... భోజనం లేకపోయినా ఉండగలను!" అన్నాడు మూర్తి కాఫీ తాగుతూ.

"మా ఉష ఉంటే మా ఇంట్లో అల్లరికేం లోటు లేదోయ్! చిన్నపిల్లలు లేరనే బెంగ అక్కరలేదు!" అన్నాడు జానకిరామయ్య. చిన్న కూతురంటే ఆయనకు ఎంతో ప్రేమ.

"బావగారూ ... కాస్త జాగ్రత్త... చెల్లాయ్ అసలే మంచిది కాదు" అంటూ గదిలోంచి వచ్చి బావగారి పక్కన కూర్చున్నాడు గోపీ.

"నీవేం చెప్పక్కరలేదురా, అన్నాయ్! పెళ్లి సంగతులు ... బావగారు అప్పుడే మరిచి పోతారా?" అంది ఉష, మూర్తిని కవ్విస్తూ.

మూర్తికి పెళ్లిలో ఉష తనని, తన ప్రెండ్సుని ఏడిపించడం ఎలా మరిచి పోతాడూ? 'ఇంత గడుగ్గాయి ఏమిటి ఈ పిల్ల — బి. ఎ. మొదటి సంవత్సరం లోనే ఇలా ఉంటే ... డిగ్రీ చేతికొస్తే ఈ పిల్ల భూమిమీద నిలబడుతుందా? తన భార్య లత నయం... బి. ఎ. పాసయినా ఎంతో నెమ్మదిగా ఉంటుంది!' అనుకున్నాడు మూర్తి.

"అమ్మాయ్, ఉషా!" అంటూ తల్లి వంటఇంట్లోంచి పిలవడంతో ఉష లోనికి వెళ్లింది.

"ఎలా గుందోయ్ ఆఫీసు వర్కు? ఇల్లు ఇప్పుడు ఇద్దరికీ సరిపోతూందా?" అన్నాడు జానకిరామయ్య, అల్లుడిని పలకరిస్తూ.

"ఆఫీసు వర్కు ఎప్పుడూ హెవీగానే ఉంటుందనుకోండి ... ఇంక ఇల్లు...ఆటూ రూమ్సుతో ఎలాగో సరిపెట్టుకుంటున్నాము. అయినా మాకుక్వార్టర్సు ఇచ్చేస్తారుగా ... వచ్చే నెలలో ఖాళీ అవుతాయిట!" అన్నాడు మూర్తి, కాఫీ కప్పు కింద పెడుతూ.

"అందుకే ... ఏకంగా క్వార్టర్సు ఇచ్చింతరవాత అమ్మాయిని తీసుకుని వెళ్లమన్నాను ... నీవు అనవసరంగా కంగారుపడ్డావు!" అన్నాడు జానకి రామయ్య.

"లేదండీ... క్వార్టర్సు ఖాళీ అవాలిగా... ఎప్పుడవుతాయో ఏమి తెలు

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్

ఎంత బిరుసైన కేశములనైనా మెత్తగా చేస్తుంది— వాటిని రోజంతా దువ్వినవి దువ్వినట్లు ఉంచుతుంది!

ఒత్తుగా, అందమైన కేశములు... ఆరోగ్యమైన, సువాసనగల కేశములు— రోజంతా దువ్వినవి దువ్వినట్లుగా ఉంటాయి స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ ధర్మమా అని.

3 సైజుల సీసాలలో లభిస్తోంది.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్, బొంబాయి

స్తుంది? అంతవరకూ హోటలు తిండి ఎన్నాళ్లని తినడం? అందుకే తీసుకు వెళ్లిపోయాను" అన్నాడు మూర్తి.

"పోనీలే. రైస్ అవీ బాగా దొరుకు తున్నాయా?"

"ఏదో దొరుకుతాయి లెండి! అయినా నాకు రొట్టెలు అలవాటయిపోయాయి. మీ అమ్మాయే కాస్త అలవాటు చేసు కోవాలి!"

"ఆడి! మీల్సు రెడీ!" అంటూ ఉష రావడంతో సంభాషణ తెగింది.

* * *

సంవత్సరాది పండుగ రానే వచ్చింది.

"అమ్మాయ్! మీ ఆయనకి ఏది ఇష్టమే?" అంది కామాక్షమ్మ కూతురిని.

"ఆయనకు స్వీట్స్ అంటే ఇష్ట మమ్మా... మైసూర్‌పాక్, లడ్డూ అలాంటివి బాగా తింటారు ఇష్టంగా... కారం పిండివంటలు అసలు ఇష్టం ఉండదు!" అంది లత గొప్పగా.

'రోజుకి అరడజను పార్లు కాఫీ తాగుతాడు... ఇప్పటికి వారం రోజుల బట్టి పంచదార కాఫీకే సరిపోవటం లేదు... పైగా స్వీట్స్ తింటాడట! పంచదార ఫాక్టరీ ఉన్నతనిని మామ గారిని చేసుకోవలసింది మహానుభావుడు! అనుకుంది ఉష, లత మాటలు విని.

"అయితే స్వీటే చేస్తాను అతనికి... వీళ్లకి వేరుగా హాట్ ఏదైనా చేస్తాను" అంది కామాక్షమ్మ, వంటకి సిద్ధం చేసుకుంటూ.

కామాక్షమ్మ ఇద్దరి కూతుళ్ల పాయంతోను వంటని కానిచ్చేసింది. పన్నెండు గంట లయింది భోజనా లయే సరికి. ఎండ ఎక్కువగా ఉండటం వల్ల కాసేపు పడుకొని రెస్టు తీసుకున్నారు. మూడు అయింది లేచేసరికి.

మామగారు పండుగకు ఏమి ఇస్తారో అని ఆత్రత పడ్డాడు మూర్తి.

"పండుగకు అంతదూరంనుంచి వచ్చి నందుకు చాలా సంతోషమోయ్!" అన్నాడు జానకిరామయ్య, సోఫాలో కూర్చొని, పక్కనున్న అల్లుడితో.

"అసలు రావడం పడదేమో అన్న కున్నాను. మీరు రాకపోతే నేను వెళ్లనే వెళ్లనని మీ అమ్మాయి పట్టుపట్టింది" అన్నాడు మూర్తి.

'అవును, పాపం! తనని ఇక్కడ ఉద్ధ రించవద్దూ!' అనుకున్నాడు జానకి రామయ్య. "ఒరేయ్, గోపీ! అది తీసుకు రా!" అని కొడుకుని పిలిచాడు.

గదిలోంచి గోపీ ఒక చక్కటి ట్రాన్సి స్టరు పట్టుకుని తండ్రికి ఇచ్చాడు వచ్చి.

"ఇదిగో వోయ్! పండుగ ప్రెజంటేషన్... నీకు కొన్నాము!" అంటూ అల్లుడి చేతికి ఇచ్చాడు జానకిరామయ్య రేడియోను.

'ఏమిటీ? అన్నరాల్ ఒక రేడియోనా? ... మొదటి పండుగకు ప్రెజంటు చేయడం ... కనీసంతన కనపరం కదా! ఒక స్కూటరేనా ఇస్తాడు మామగారని తను అనుకున్నాడు... పెద్ద ఆఫీసరు కదా! ఇంత కక్కుర్తి ఏమిటీ? తన హోదాకి తగ్గట్టు పెట్టవద్దా? క్రితం సంవత్సరం పెళ్లయిన తన ప్రెండుకి ... వాళ్ల మామగారు కారు ప్రెజంటు చేశాడు మొదటి పండుగకు. పోనీ తన మామగారు అంత ఉన్నవాడు కాకపోయినా మరీ ఇంత కక్కుర్తా?' మూర్తి తీవ్రంగా ముఖం పెట్టి రేడియో అటూ, ఇటూ తిప్పి చూశాడు.

'ఆ ముఖం చూడు! ఎలా పెట్టుకున్నాడో? ఆముదం తాగినవాడిలాగా! ఈ అల్లుళ్లకి ఎంత దోచిపెట్టినా సంతోష ముండదు! తనకి కావలసిన వన్నీ పెట్టడానికి తనకి డబ్బు ఉండక్కర లేదా? అన్ని గ్రహాలు సంతోష పెట్టగలం గానీ ఈ గ్రహాన్ని సంతోష పెట్టలేము!' అనుకున్నాడు జానకిరామయ్య, అల్లుడి ముఖం చూసి.

"ఈ మోడల్ కొత్తది కదా అని కొన్నాము" అన్నాడు పైకి.

'నా ముఖంలా ఉంది ... ఇంత చిన్నదాన్ని గురించి ... ఏమిటో చెబుతున్నాడు మహ ... ఇది ఇస్తాడని ముందే తెలిస్తే తను అంతదూరంనుంచి రాకనేపోదును' అనుకున్నాడు మూర్తి, మామగారి మీద మంటగా.

ఇంతలో కామాక్షమ్మ బట్టలు కొత్తవి తీసుకుని వచ్చింది అల్లుడికి ఇద్దామని.

"మా కున్నదానిలో ఏదో పెడుతున్నాము. నీవు ఇలాగే ప్రతి పండుక్కీ వచ్చి మమ్మల్ని సంతోషపెట్టాలి!" అంటూ టెరిలిన్ మాటుని అల్లుడి చేతిలో పెట్టింది కామాక్షమ్మ.

"బావగారూ... మీ పేంటు కలర్ చూడండి... అది నా పెలక్షనే? ఎలా ఉంది?" అంది అప్పుడే కొత్తబట్టలు ధరించి వచ్చిన ఉష.

"బాగానే ఉంది... మేము రోజూ ఆర్డినరీగా యూస్ చేసేవే" అన్నాడు మూర్తి, బట్టల వంక చూస్తూ.

'ఇక్కడికి ... అతని బట్టలకే మాటయాభై రూపాయ లయింది. ఆర్డినరీ వేగా ... అని తీసి పారేస్తున్నాడు. అసలు ఇప్పటికి వారం రోజులయింది వచ్చి. ఒక్కసారి ఎప్పుడూ ముఖం విప్పారగా చూడలేదు... ఎంత పెట్టినా ఇలాంటి వారి కింతే!' అనుకున్నాడు జానకిరామయ్య.

• • •

"వస్తానండి, మామగారూ!" అంటూ మామగారికి చెప్పాడు మూర్తి.

'అమ్మయ్య, గ్రహం కదులుతూంది!' అనుకున్నాడు జానకిరామయ్య.

"మంచిదోయ్! వెళ్లగానే ఉత్తరం రాయి!" అన్నాడు పైకి.

'వెళుతున్నామంటే రెండు రోజులు ఉండండి అని మాటవరసకైనా అనడు మామగారు... ఇంత పిసినారి ఏమిటి ... ఉండమంటేమటుకు తనకి పెలవు ఉండదు కదా ... మర్యాద కోసమైనా అనవచ్చా?' అనుకున్నాడు రిక్షా ఎక్కుతూ మూర్తి.

"అమ్మా, వస్తానే!" అంది లత. రిక్షా కదిలింది.

"ఎంత పెట్టినా ... మన అల్లుడి ముఖంలో కళే ఉండదండీ!" అంది కామాక్షమ్మ.

"అందుకనే కదమ్మా ... మనగ్రహాల్లో ఒక గ్రహాన్నిచేపికొలున్నవ్వారు!" అంది ఉష, ప్రక్కనే ఉండి.

"కాని ఈ గ్రహాన్ని సంతోష పెట్టలేము!" అన్నాడు జానకిరామయ్య లోనికి నడుస్తూ. ★

గమనిక

ఈ సంచికలో 41 వ పేజీలో ప్రారంభమైన కథ 'మనిషిలోని మంచి' రచించిన వారు శ్రీవక్కలంక రామారావు.

— ఎడిటర్

BRIDE WANTED

"Very beautiful, healthy, affectionate, tender-hearted, happy and noble-minded, smart and highly cultured bride with fair complexion" (any college education, age below 23, height between 5'-3" and 5'-10"), from a respectable Reddy family Or any highly cultured and appreciable decent family wanted for a bachelor (M.S., U.S.A., age 26, handsome, generous and belonging to a Reddy family) now working in California. High Salary. Will be permanently returning to India after a couple of years. No dowry required. Appropriate persons or families may send their sincere replies with bride's details addressed to —

REDDY, POST BOX No. 1933, HOLLYWOOD, CALIF. 90028, U.S.A.

తెల్లవెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ మా "కేష్‌రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్‌ఆయిల్ తెల్లవెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవెంట్రుకలను నల్లవిగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—

Bharat Treatment Centre (R), P.O. Katri Sarai (Gaya)

తలనొప్పా? ఫ్లూ?

శాలోఫెన్ బాధానివారిణి మాత్రలు

చప్పున, చల్లగా మీ బాధని పోగొడ్తాయి

శాలోఫెన్
ఉన్నపోటు బాధ ఉండదు

శాలోఫెన్ మాత్రలు ఇప్పుడు దిరిదిగా దొరుకుతున్నాయి. తలనొప్పి, పంటినొప్పి, జ్వరలక్షణాలు, కండరాలనొప్పి - వీటికి శాలోఫెన్ వాడిచూడండి. శాలోఫెన్ మాత్రలు పెద్దవి, గుణంలోకూడా గొప్పవి. శాలోఫెన్ మాత్రల తయారుకి వాడబడే ఉత్తమ ఔషధోత్పత్తి ప్రమాణాలు ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసేవే.

ఇదే అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపే అని గుర్తు ఉంచుకోండి.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4

FOSAS1061TEB